## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న హెచ్ఎం శ్రీనివాస్

తిరుమలగిరి, నవంబర్ 4 : తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థిని స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది. పాఠశాలకు చెందిన 1984 పదో తరగతి బ్యాచ్ విద్యార్థిని ఈదునూరి విజయకుమార్ తన భర్త సోమిరెడ్డితో కలిసి రూ.20 వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను హెచ్ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి మరో రూ.40 వేలు ఇస్తామని ప్రకటించారు.

## ఆర్థిక సాయాలు


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ రేణుక

అర్వపల్లి, నవంబర్ 4 : మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెరుకు వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భౌతికకాయాన్ని శనివారం ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్ సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, రైతు కో-ఆర్డినేటర్ గుండె ఈశ్వర్, నాయకులు తొట్ల శ్రీను, తెలుసూరి సోమయ్య, వనం గోపాల్, అలుగుబెల్లి భాస్కర్‌రెడ్డి, పానుగంటి నాగరాజు, బొడ లింగయ్య పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన లింగమల్లు తండ్రి అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నాగారం గీతాంజలి యూత్ సభ్యులు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు అందించారు.

## దాసరి పాండుకి సేవాభారతి జాతీయ పురస్కారం


అవార్డు అందుకుంటున్న దాసరి పాండు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 4 : పట్టణ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన దాసరి పాండుకి సేవా భారతి జాతీయ పురస్కారం లభించింది. శనివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి అవార్డును అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బండలపై అద్భుతమైన శిల్పాలు చెక్కడం, బియ్యం గింజలపై పేర్లు రాయడం వంటి సూక్ష్మ కళలను గుర్తించి అవార్డును అందజేసినట్లు పేర్కొన్నారు.

# తుంగతుర్తి అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్ల మారింది

కాంగ్రెస్ నెత్తురు పాలనలో గోరిలే దర్శనమిచ్చేవి

నేడు కాళేశ్వరం జలాలతో ధాన్యపు రాశులు దర్శనం

మద్దిరాల మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి


మద్దిరాల : రామచంద్రాపురం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మద్దిరాల, నవంబర్ 4 : తుంగతుర్తి ప్రాంతం 2014కు ముందు ఎట్లుండే.. 2014 నుంచి ఇప్పటి వరకు ఎట్లా మారిందో ప్రజలు గమనించాలని బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిగూడెం, రామచంద్రాపురం, గుమ్మడవెల్లి, చందుపట్ల, కుంటపల్లి, కుక్కడం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014కు ముందు కాంగ్రెస్ పాలనలో తుంగతుర్తి ప్రాంతంలో రక్తం పారి గోరిలే దర్శనమిస్తుండేవని.. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం పారిస్తున్న కాళేశ్వరం నీళ్లతో ధాన్యపు రాశులు దర్శనమిస్తున్నాయన్నారు. 2014, 2018లో ఉద్యమ రథసారధి, తెలంగాణ ప్రగతి నిర్మాత సీఎం కేసీఆర్ తనకు అవకాశం ఇచ్చి ఈ ప్రాంతానికి పంపితే మీ బిడ్డగా ఆదరించి సేవచేసే భాగ్యం కల్పించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తుంగతుర్తిని మరింత అభివృద్ధి చేయడానికి మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. 2014కు ముందు తుంగతుర్తి గడ్డ కక్ష్యలు, కొట్లాటలు, నిత్యం గొడవలతో అల్లకల్లోలంగా ఉండేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తుంగతుర్తి గడ్డకు కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి రైతులకు, రైతు కూలీలకు చేతినిండా పని కల్పించడంతో గొడవలకు దూరంగా ఉన్నట్లు చెప్పారు. నియోజక వర్గంలో లక్ష యాభై వేల ఎకరాలకు కాళేశ్వరం జలాలు అందుతున్నాయంటే సీఎం కేసీఆర్ కృషి వల్లే జరిగిందని వివరించారు. ముప్పై, నలభై ఏండ్ల నుంచి నిండని చెరువులు ఎండకాలంలోనైనా, చలికాలంలోనైన మత్తడి దుంకుతున్నాయంటే అది సీఎం కేసీఆర్ ఆలోచనలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తోనే సాధ్యపడిందన్నారు. తుంగుతుర్తిలో వంద పడకల ఆస్పత్రి, రహదారులు, జాతీయ రహదారులు తీసుకువచ్చి దూర ప్రయాణాన్ని దగ్గర చేయడం జరిగిందని వివరించారు. రైతాంగానికి సాగునీరు, 24 గంటల కరెంట్, పంట పెట్టుబడికి సాయం, పండిన పంటను సైతం ప్రభుత్వం మద్దతు ధరతో కొనడం జరుగుతుందని చెప్పారు. నియోజక వర్గంలో 93 వేల మందికి రైతు బంధు, 53 వేల మందికి ఆసరా పెన్షన్లు, 11 వేల మందికి కల్యాణలక్ష్మి, 8 వేల మందికి కేసీఆర్, న్యూట్రిషన్ కిట్లు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే ముచ్చటగా మూడోసారి కారు గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని మండల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్రావెంకన్న, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు మల్లు కపోతంరెడ్డి, ఆకుల ఉప్పలయ్యగౌడ్, కన్న వీరన్న, తీగల వెంకన్న, కోడి శ్రీను, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలతాశ్రవణ్‌కుమార్, మారెల్లి యాకయ్య, వెంకట్‌రెడ్డి, వడ్డాణం మధుసూదన్, మల్యాల నర్సయ్య, గుండ్ల నాగయ్య, మల్లు ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కిశోర్ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

### సర్పంచ్ ప్రణీతరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తుంగతుర్తి : మండలంంలోని బండరామారం గ్రామంలో సర్పంచ్ ఉప్పునూతల ప్రణీతరెడ్డి అత్త సుకన్యాదేవి మృతిచెందారు. భౌతికకాయాన్ని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుం బ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ఎర్రోజు నారాయణ, కొడిదల ఎల్లయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అభివృద్ధి కొనసాగేలా కారు గుర్తుకు ఓటేయాలి

• మున్సిపల్ కౌన్సిలర్ వెంకన్న


తుంగతుర్తి : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మోత్కూరులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరు, నవంబర్ 4 : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాలనలో తుంగతుర్తి నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఆదరించాలని, అభివృద్ధి కొనసాగేలా బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న ప్రజలను కోరారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధి అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యురాలు దబ్బెటి శైలజ, వార్డు ఇన్‌చార్జీలు మర్రి అనిల్, పురుగుల మల్లయ్య, కట్ట ఇంద్రజ్యోతి, పొల్నేని ఆనందమ్మ, స్వామిరాయుడు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గాదరి కిశోర్ గెలుపు ఖాయం..

తుంగతుర్తి : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మరోమారు గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని 235వ బూత్ పరిధి అలాగే రావులపల్లి, గుడితండా, వెంపటి, బండరామారం, అన్నారం, వెలుగుపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఇరుగు సైదులు, ప్రసాద్, చింతకుంట్ల మనోజ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు ఫజిలుద్దీన్, మొగలగాని వంశీ, షేక్ పాషా, మల్సూర్, వెంకన్న, తునికి సాయిలు, తునికి లక్ష్మి, వెంకన్న పాల్గొన్నారు.

### అభివృద్ధిని గడప గడపకూ వివరించాలి..

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడప గడపకూ వెళ్లి వివరించి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల నాయకుడు రామసహాయం జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని బిక్కుమళ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపల్లి అశోక్, రాజేశ్, శ్రీనివాస్, రామయ్య, వెంకన్న, తిరుపతి, ఏడుకొండలు, గంగయ్య, లింగయ్య, మధు పాల్గొన్నారు.

### నేడు అర్వపల్లిలో ఎమ్మెల్యే కిశోర్ ఎన్నికల ప్రచారం

అర్వపల్లి, నవంబర్ 4 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. మండలంలోని బొల్లంపల్లి, సీతరాంపురం, కొత్తగూడెం, రామన్నగూడెం, వేల్పుచర్ల, అడివెంల, ఉయ్యాలవాడ, కుంచమర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సీఎం కేసీఆర్ మలి విడుత ఎన్నికల ప్రచారం షెడ్యూల్ ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననున్నారు. తర్వాత ఈ నెల 20న నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభలకు కేసీఆర్ హాజరుకానున్నారు. చివరగా ఈ నెల 21న సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన జరుగనున్నది. సూర్యాపేటలో గత ఆగస్టు 20న జరిగిన ప్రగతి నివేదన సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్న విషయం తెలిసిందే. దాంతో ఉమ్మడి జిల్లాలో చివరగా సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ ప్రచారాన్ని పూర్తి చేశారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోరుతూ భారీ బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. గత నెల 16న భువనగిరి, 26న మునుగోడు, 29న కోదాడ, తుంగతుర్తి, ఆలేరులో, 31న హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ బహిరంగ సభల్లో కేసీఆర్ ప్రసంగించారు. ఇప్పటివరకు జరిగిన అన్ని సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఊహించిన దాని కంటే భారీ సక్సెస్‌గా సభలు జరుగడం విశేషం. ఇక నామినేషన్ల అనంతరం జరుగనున్న మిగిలిన నాలుగు సభలకు కూడా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధినేత సభలతో అన్నిచోట్లా పార్టీలో గెలుపుపై మరింత విశ్వాసంతోపాటు శ్రేణుల్లో సమరోత్సాహం నెలకొన్నది.

# తుంగతుర్తిలో రెండో రోజు ఒక్కటే నామినేషన్

తుంగతుర్తి, నవంబర్ 4 : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రెండోరోజు శనివారం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరుపున దేవరకొండ జానయ్య అనే వ్యక్తి నామినేషన్ దాఖలు చేశాడు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి, డీఎస్పీ రవి కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, హరిశ్చంద్రప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.